జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 18, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

### తెలంగాణ బంద్ విజయవంతం చేద్దాం

## బీసీ రిజర్వేషన్లు సాధిద్దాం : ఈటల



బోయిన్‌పల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం బీసీ సంఘాల పిలుపుమేరకు శనివారం నిర్వహించనున్న "తెలంగాణ బంద్" కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొననున్నారు. కంటోన్మెంట్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జరుగనున్న ఈ నిరసనలో ఎంపీ ఈటల రాజేందర్ శనివారం ఉదయం 6 గంటలకు పాల్గొని బీసీ సంఘాలకు సంఘీభావం ప్రకటించనున్నారు. బీసీలకు న్యాయం చేయడం, 42 శాతం బీసీ రిజర్వేషన్ల 7లో..

## మహిళలు, బాలికల భద్రతకు

# అత్యంత ప్రాధాన్యత

### - నేర నియంత్రణలో సీసీటీవీల పాత్ర కీలకం - జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి




వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి): మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నియడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షలో ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై ఎస్పీ దృష్టి సారించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, విచారణను వేగవంతం చేసి నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, జారీ అయిన నాన్-బెయిలబుల్ వారెంట్ల ( ఎన్ ఆర్ డబ్ల్యులు) అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచి వారిని నియంత్రించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలకు గల కారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న హాట్‌స్పాట్‌లలో నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించడానికి కళాజాత బృందాల వివరాలు 9లో..

### ఎంతో పుణ్యం చేసుకుంటే

## డాక్టర్లవుతారు

-హెల్త్‌కేర్ అవార్డ్స్‌లో కిషన్ రెడ్డి, హరీష్ రావు ప్రశంసలు

3 లో..




### శామీర్‌పేట్ పెద్ద చెరువు లోని

## వ్యర్థాల తొలగింపు

-ప్రజాజ్యోతి ఎఫెక్ట్
- ప్రజాజ్యోతి వార్తకు రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు
- జెసిపి సహాయంతో వ్యర్థాలు తొలగించిన మున్సిపల్ సిబ్బంది
- సంతోషం వ్యక్తం చేసిన పర్యాటకులు, స్థానిక ప్రజలు

3 లో..



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్

**భారాస అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ తరుపున ప్రచారం**
**అభ్యర్థి మాగంటి సునీతను శాలువాతో**
**సత్కరించిన రవీందర్ యాదవ్**
**జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పబోతున్నారు**
**ఉప ఎన్నికలో భారాస బంపర్ మెజార్టీతో విజయం ఖాయం**
**శేరిలింగంపల్లి యువ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడి**





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ విస్తృత ఎన్నిక ప్రచారం చేశారు. తన అనుచరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారాస అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ తరుపున ఎన్నికల ప్రచారంలో ఆమెతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగంటి సునీతను శాలువాతో సత్కరించారు. అనంతరం అభ్యర్థితో కలిసి పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. రవీందర్ యాదవ్ తో పాటు పార్టీ ముఖ్యనేతలు స్థానిక ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు. కేసీఆర్ పాలనలో అందిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాడు మున్సిపల్ మంత్రిగా హైదరాబాద్ ను అభివృద్ధి చేసి ప్రపంచ నగరాల సరసన నిలబెట్టారని కొనియాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించబోతుందని, దాన్ని ఆపడం ఏ పార్టీ, ఏ నాయకుడి తరం కాదని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# ప్రాణరక్షణ నైపుణ్యాలను పౌరుల్లో పెంచడానికే సీపీఆర్ అవగాహన కార్యక్రమం

**-పీఐబీ ఏడీజీ శృతి పాటిల్**
**- దేశవ్యాప్త సీపీఆర్ అవగాహన సప్తాహంలో భాగంగా**
**హైదరాబాద్‌లోని సీజీఓ టవర్స్‌లో సీపీఆర్ టెక్నిక్ మహా ప్రదర్శన**






**శేరిలింగంపల్లి,అక్టోబరు 17 (ప్రజాజ్యోతి):** సాటి మనుషుల ప్రాణాలను కాపాడే నైపుణ్యాల పట్ల పౌరుల్లో అవగాహనను పెంపొందించాలనే లక్ష్యంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) అవగాహన ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని పీఐబీ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ అన్నారు. సీపీఆర్ అవగాహన సప్తాహాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక కవాడిగూడ సీజీఓ టవర్స్‌లో ఓ మహా ప్రదర్శనను పీఐబీ ఏర్పాటు చేసింది. ఈ నెల 13నే సీపీఆర్ అవగాహన సప్తాహం దేశమంతటా ఆరంభమైంది. గుండె కొట్టుకోవడం అకస్మాత్తుగా ఆగిపోయే స్థితిలోనూ మనిషికి ప్రాణాపాయం సంభవించకుండా నివారించడం సాధ్యమేనని ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన సెంట్ జాన్ అంబులెన్స్ (ఇండి యా) తెలంగాణ స్టేట్ సెంటర్ డైరెక్టరు శ్రీ వి.వి.వి.ఎస్. మూర్తి స్పష్టం చేశారు. సీపీఆర్ చేయడాన్ని అందరూ నేర్చుకొనేలా దీనిని జాతీయ స్థాయిలో ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రాధాన్య కార్యక్రమంగా అమలు చేస్తూ, ప్రజల్లో స్పృహను పెంచుతున్నారని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని సభికుల ఎదుట సెంట్ జాన్ అంబులెన్స్ (ఇండియా) తెలంగాణ స్టేట్ సెంటరుకు చెందిన వైద్యులు, నిపుణులు ప్రదర్శించారు. సభికులలో నుంచి కొందరిని ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనాల్సిందని కోరి స్వయంగా అభ్యాసం చేసేటట్లు ప్రోత్సహించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా అధికారులకు, సిబ్బందికి మౌలిక సీపీఆర్ టెక్నిక్‌లపై వైద్య వృత్తినిపుణులు శిక్షణనిచ్చారు. సరి అయిన పద్ధతులను పాటించడం, ఎంత సేపట్లో ఏమేం మెలకువలను పాటించాలో ప్రత్యక్షంగా చేసి చూపెట్టారు. సీజీఓ టవర్స్‌లో దాదాపు 20 విభాగాల అధికారులు, సిబ్బంది ఈ లైవ్ డెమానిస్ట్రేషన్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల లో మా వాటా తేల్చండి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) హైదరాబాద్**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బి సి ల కు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లలో మైనారిటీ వెనకబడిన కులాల వాటా తేల్చలని మైనారిటీ వెనకబడిన కులాల (ఎం బి సి) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణ గుర్రై, రిజర్వేషన్ ఫలితాలు అందుకోలేని స్థితిలో మైనారిటీ వెనకబడిన కులాలు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం అమలు చెయ్యాలని చూస్తున్న 42శాతం రిజర్వేషన్లలో ఎంబిసిల జనాభా నిష్పతి ప్రకారం మేమెంతో–మాకంత వాటా కేటాయించాలి అని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎం బి సి సంక్షేమ సంఘం (ఎంబీసీ) అధ్యక్షులు గోగికార్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బి సి రిజర్వేషన్ ల లో పార్టీ పరంగా మా ఎం బి సి ల కు ఎంత శాతం కేటాయిస్తారో స్పష్టం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఎం బి సి నేతలు కోరారు. బి సి లలో కొన్ని కులాలు(నాలుగు/ఐదు) మాత్రమే రిజర్వేషన్ ఫలితాలు అందుకుని కొంత మెరుగైన స్థితి లో ఉన్నాయని, అత్యధిక జనాభా కలిగిన, అత్యల్ప కులాల మైన మా ఎంబిసి లు ఆర్థిక, సామాజిక రాజకీయ రంగాలలో అణిచివేతకు, నిర్లక్ష్యానికి, నిరాదరణ కు గుర్రై ఉన్న నేపథ్యంలో జనాభా నిష్పత్తి ప్రకారం మేమెంతో మాకంత వాటా అనే ఈ డిమాండ్ పట్ల మీ వైఖరి తెలియచేయాలని తెలంగాణా సిగనిఫికెన్స్ అధికార, ప్రతిపక్షాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. 42 శాతం రిజర్వేషన్ ల అంశాన్ని తొమ్మిదివ షెడ్యూల్ లో చేర్చి చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీ జరిగే బంద్ కు తమ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మోహన్ బైరాగి, రాచకొండ రమేష్, ఎం బీసీ కులాల ప్రతినిధులు వెంకటాచారి, గురుచరణ్, సత్యం వంశరాజ్, సోమాచారీ, చింత స్వామి, పాపని నాగరాజు, నిమ్మల వీరన్న, సురేష్ సబ్బే, నగేష్, సుమిత్రాబాయి, జీజె రాజా తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవములు పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి లో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయం లో జరిగిన శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ,స్వాములకు అన్న ప్రసాదాలు వడ్డించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీజీపీని కలిసిన గుజ్జుల మహేష్



**తలకొండపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర డీజీపీగా ఇటీవల నూతనంగా నియమి ంతులైనా శివధర్ రెడ్డిని హైదరాబాదులో డీజీపీ కార్యాల యంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ శుక్రవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు . పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోని శాంతి భద్రతల ఫలు సమస్యలను డీజీపీకి గుజ్జుల మహేష్ వివరించారు.

# శ్రీరామ్ నగర్ లో సిసి రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సిసి రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో సరి అయిన పద్ధతిలో చేపట్టాలని పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, క్రాంతి కిరణ్, నాగరాజు,నర్సింగ్ రావు,మోహన్ రెడ్డి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములకు మాలవిరమణ వరకు నిత్యఅన్నదానం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ లో శ్రీ శ్రీ బ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామలకు మాలవిరమణ వరకు నిత్యఅన్నదానం కార్యక్రమం ఏనుగుల మాధవ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని అయ్యప్ప స్వాములకు, భక్తులకు వడ్డించారు. అనంతరం అరుణ్ గురుస్వామి అయ్యప్ప స్వాములకు, భక్తులకు భక్తి స్వామి వారి ఆశీస్సులు అందించారు.. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూపాప్ కేఫ్ ను ప్రారంభించిన కొమిరిశెట్టి సాయి బబా



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**: హౌసింగ్ బోర్డ్ కాలనీ మెట్రో స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ షాప్ కెఫే ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమం లో నిర్వాహకులు సాయిబాబా ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు గౌతమ్, ఫణి, భవాని ప్రసాద్ రెడ్డి నాయకులు భాస్కర్, రమేష్ గౌడ్, మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నేత వినతి

### - యూనివర్సిటీలో పర్యావరణాన్ని కాపాడాలి





**సికింద్రాబాద్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** ఆర్ట్స్ కాలేజ్ ముందున్న ల్యాండ్‌స్కేప్ గార్డెన్ సుందరీకరణలో భాగంగా లక్షల రూపాయలు వెచ్చించి అందంగా తీర్చిదిద్దినప్పటికీ, ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా ఉద్యానవనంలో నీటిమడుగులు ఏర్పడి, చెత్త కుళ్లిపోవడంతో పార్కు పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపించిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ పార్క్‌లో ప్రతిరోజూ అనేకమంది విద్యార్థులు, స్థానికులు వ్యాయామం, యోగా, కాలినడక కోసం వస్తారని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో పర్యావరణాన్ని కాపాడితేనే మన ఆరోగ్యాన్ని కాపాడినట్లవుతుందని ఆయన అన్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ పరిపాలన వ్యవహారాల రిజిస్ట్రార్ నరేష్‌రెడ్డి కి ఈ రోజు వినతిపత్రం సమర్పించినట్లు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు.

# చందానగర్ లో బిసి జేపీసీ ఆందోళన

### - రిజర్వేషన్ల వ్యతిరేకులకు సద్బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ కు వినతి
### - బంద్ ఫర్ జస్టిస్' ను విజయవంతం చేయాలని సబ్బండ వర్గాలకు బిసి జేపీసీ పిలుపు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**: తెలంగాణలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శేరిలింగంపల్లి బిసి జెఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్న వ్యతిరేక శక్తులకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని జేఏసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ లు మాట్లాడుతూ... దేశంలో స్వతంత్రం వచ్చిన నాటినుంచి నేటి వరకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేవలం బిసి లకు మాత్రమే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీన బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తలపెట్టిన తెలంగాణ బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, బీసీ జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, సగర సంఘం గ్రేటర్ అధ్యక్షుడు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంగాధర్ సగర, జేఏసీ నాయకులు జిల్ల గణేష్, సీతారాం సగర, రామకృష్ణ సగర, అశోక్ యాదవ్, నరసింహ, శంకర్ ముదిరాజ్, బాలరాజు సగర, నారాయణ రావు, శివశంకర్, ఆంజనేయులు సగర, చింతకింది రవీందర్ గౌడ్, కుమార్ యాదవ్, చెన్నం రాజు ముదిరాజ్, చందు సగర, శివ సగర, రాము, తిరుమలేష్, అడ్వకేట్ రమేష్, అంజమ్మ, మాధవి, బిక్షపతి, వెంకట నర్సింహా రావు, రమేష్ గౌడ్, రాజు ముదిరాజ్, మధుకుమార్, పెద్ద సంఖ్యలో బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు,



## నిజమైన సంస్కృతీ, సంప్రదాయాల పునరుజ్జీవన యాత్ర "ధర్మ విజయ యాత్ర" : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

### శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి దివ్యాశీస్సులను అందుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులు.



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)**సనాతన ధర్మ పరిరక్షణ, ప్రచారం, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా శృంగేరీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన "ధర్మ విజయ యాత్ర" కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కొంపల్లి ఎన్సీఎల్ కాలనీకి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత సేవలో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కుటుంబసమేతంగా హాజరై శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి ఘనస్వాగతం పలికి జగద్గురుల అనుగ్రహభాషణంలో పాల్గొనగా శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ దంపతులకు వారి దివ్యాశీస్సులను అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ. వేద, శాస్త్ర, ఉపనిషత్తులపై విశాలమైన పరిజ్ఞానం కలిగిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు మా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యానికి చేపట్టిన ఈ యాత్ర ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ, మనలోని సద్గుణాలు, సత్సంకల్పాలు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాచర్ల హైందవి – రవిచంద్ర శర్మ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మా రెడ్డి, కె. వెంకట్ రాంరెడ్డి, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శిరీష ప్రవీణ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో పుణ్యం చేసుకుంటే డాక్టర్లవుతారు

### -హెల్త్ కేర్ అవార్డ్స్‌లో కిషన్ రెడ్డి, హరీష్‌రావు ప్రశంసలు

**హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)** : హైబిజ్ టీవీ నిర్వహించిన హెల్త్ కేర్ అవార్డ్స్–25 ఎడిషన్–5 కార్యక్రమం హెచ్ఐసిసి నోవోటెల్‌లో జరిగింది. హెల్త్ కేర్ రంగంలో అసాధారణ సేవలు అందించిన వైద్యులు, ఆసుపత్రులు, సంస్థలు, ప్రత్యేక వ్యక్తులను ఈ అవార్డ్స్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, సిద్ధిపేట ఎమ్మెల్యే టి. హరీష్ రావు హాజరయ్యారు. వీరి సమక్షంలోనే పలు కేటగిరీల్లో అవార్డులు ప్రదానం చేయబడ్డాయి. కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, గ్యాస్ట్రోఎంటరాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్స్, ఆంకాలజీ వంటి 25కి పైగా స్పెషాలిటీల్లో ఈ అవార్డులు ప్రదానం చేశారు. అలాగే, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, సోషల్ ఆర్గనైజేషన్లు వంటి కేటగిరీల్లో కూడా సత్కారాలు జరిగాయి. ప్రత్యేకంగా ఈ రంగంలో జీవితకాల సేవలు అందించిన ప్రముఖులకు లెజెండరీ అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ హెల్త్ కేర్ వ్యవస్థ దేశ ప్రగతిలో కీలకమైనదని, ఈ అవార్డ్స్ ద్వారా గుర్తించబడిన సేవలు దేశ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. హైదరాబాద్ హెల్త్ అండ్ లైఫ్ సైన్సెస్, ఫార్మా హబ్ గా మారిందని, విదేశీయులు సైతం ఇక్కడికి వైద్యం కోసం వస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణలో హెల్త్ కేర్ రంగం అభివృద్ధికి ఉత్తమ డాక్టర్లు చేసిన సేవలు ముఖ్యమైనవనీ, ఈ అవార్డ్స్ వారి కృషికి స్ఫూర్తినిస్తాయని, వైద్యరంగంలో నిజాయితీతో పనిచేసిన వారికి గొప్ప గుర్తింపు ఉంటుందని అన్నారు.



# చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి దాడిపై ఎమ్మార్వోకు వినతి

**- సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కే రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏమిటి**

**- దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలి.**

**- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ? మాదిగ**



**తలకొండపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమేననీ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిపోతుగంటి కృష్ణ? మాదిగ అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి మాదిగ,ఎమ్మార్పీఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు తుడుం శ్రీను మాదిగ లు డిమాండ్ చేశారు. శుక్రవారం తలకొండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించి ఎమ్మార్పీఎస్ నిరసన ప్రదర్శన ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయి స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు. ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, వెంటనే కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిజేపై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థ అధ్వర్యంలో దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ తలకొండపల్లి తహసీల్దారుకు వినతిపత్రం అందజేసినారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామచంద్ర మాదిగ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కిరణ్ పూలే మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు దర్పుల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పోతుగంటి కుమార్, ప్రవీణ్, సీనియర్ నాయకులు విఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులుపెరుమాండ్ల నారాయణ మాదిగ, పెరుమాండ్ల కుమార్ మాదిగ, శేఖర్, సంజీవ, కాలే అనిల్, దుళ్ల శ్రీశైలం, జూలపల్లి గ్రామ అధ్యక్షులు మంద అనిల్ మాదిగ, దర్పుల గోపాల్ బాలస్వామి, పాండు, రమేష్, జగన్, శ్రీకాంత్ సురేష్, నవీన, సుల్తాన్, ప్రవీణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## డీజీపీని కలిసిన తలకొండపల్లి బీఆర్ఎస్ నాయకులు ఉప్పనమోని తిరుపతి



**తలకొండపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర డీజీపీగా నూతనంగా ఇటీవల నియమితులైన శివధర్ రెడ్డినీ హైదరాబాదులో డిజిపి కార్యాలయంలో తలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పనమోని తిరుపతి ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## నేడు జరిగే బీసీ బందును జయప్రదం చేయండి

**- తలకొండపల్లి బిజెపి అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్**



**తలకొండపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నేడు బీసీ జేఏసీ అధ్వర్యంలో తలపెట బోయే బీసీ బంద్‌ను జయప్రదం చేయాలని తలకొండపల్లి బిజెపి అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపు మేరకు తలకొండపల్లి మండల కేంద్రం లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు బీసీ బందును విజయవంతం చేయ టూలని నాయకులకు రవి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ బంద్ లో నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులకు మండల నాయకులకు కార్యకర్తలకు, అనుచర వర్గం అధ్వర్యంలో విజయవంతం చేయాలని కోరారు. బీసీలకు న్యాయం చేసిందే బిజెపి, బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి, 27 మంది బీసీలను మంత్రులను చేసింది బిజెపి పార్టీ అనీ గుర్తు చేసారు. బీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించింది బిజెపి పార్టీ అనీ, బీసీల సంక్షేమం కోసం కులగణన చేసి వారికి న్యాయం చేకూర్చే దిశలో నిరంతరం బిజెపి కృషి చేస్తుందని గుర్తు చేసారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి..

**దుండగుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

**తిరుమలగిరి మండల కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ధర్నా..**



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసును సుమోటోగా తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ, తిరుమలగిరి మండల కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, దళిత నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటుక శ్రీ కిషన్ మాదిగ మాట్లాడుతూ.. “సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి, వారికి కూడా తగిన శిక్షలు పడేలా స్వతంత్ర ధర్యాకు జరగాలి. ప్రజాసామికవాద ధోరణి కలిగిన సీనియర్ జడ్జిలతో ఈ ఘటనపై విచారణ జరపాలి,” అని డిమాండ్ చేశారు. అనంతరం నాయకులు వినతిపత్రాన్ నీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నంగునూరు విశ్వనాథ్, రాష్ట్ర ఎరుకల సంఘం ప్రధాన కార్యదర్శి కుత్తడి రవికుమార్, బాగారి నరసింహ, కొమ్ముల మధు మాదిగ, ప్రవీణ్ మాదిగ, పెంబర్తి బాబేందర్, మక్కల అశోక్, డి. రఘు, కె.పి సంతు, శ్రీకాంత్, సాయి కుమార్, కుత్తడి మధుసూదన్, కుత్తడి సాయికుమార్, తుడుము సుదర్శన్ మాదిగ, గాయని గంగాధర్, నరేష్ ముదిరాజ్, అనిల్, సంపత్, గోవర్ధన్, కొబ్బరి బొండం నరసింహ, బాలు, నాని, తేజ తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డు నిర్మాణంకై కలెక్టర్‌కు వినతి

**తలకొండపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీ రామకృష్ణాపురం గ్రామం నుంచి కేశంపేట్ మండలనికి 4 కిలోమీటర్ల జెడ్‌పి రోడ్డు కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రం అందజేసిన వారిలో తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్లకేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, గులమరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శబరిమల మహా పాదయాత్ర భక్తులకు ఘన స్వాగతం పలికిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** బిహెచ్ఇఎల్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్ర బృందానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం లో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిశాలువాలతో సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం రంగనాథ్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఏసీ చైర్మన్, శేరిలి ంగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ…, బిహెచ్ఇఎల్ అయ్యప్ప స్వామి దేవాల యం నుండి శబరిమల వరకు పాదయాత్ర చేయడం అభినందనీయమని, శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఏ ఆటంకం లేకుండా భక్తులు సురక్షితంగా తమ యాత్ర పూర్తి చేయాలని కోరారు. అనంతరం గోపనపల్లి తండాకు చెందిన సీనియర్ నాయకుడు అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద విందు ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం కాలినడకన శబరిమల బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వామిలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బూచి రెడ్డి, ఎస్.ఎన్.రెడ్డి, శ్రీశైలం, కిరణ్, చారు, పాదయాత్ర భక్తులు, సీనియర్ నాయకులు, శేఖర్, సుమన్, శ్రీశైలం, స్థానిక నేతలు కార్యకర్తలు స్వాముల కుటుంబ సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర బిసి బందును విజయవంతం చేయాలి

- తలకొండపల్లి మాజీ ఎంపీపీ తిరుమణి శ్రీశైలం గౌడ్



**తలకొండపల్లి అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా నేడు తలపెట్టబోయే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్‌లో సకల జనులు,బీసీ కులాలు, రిజర్వేషన్ కు మద్దత్తు తెలిపే కుల సంఘంలు పాల్గొని విజయవంతం చెయాలనీ రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ బీసీ సంఘం నాయకులు తిరుమని శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. తలకొండపల్లి మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా బీసీ బంద్ కు అన్ని కులాల వారు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తిరుమని రవి గౌడ్, బాలకుమార్ గౌడ్ బీసీ రిజర్వేషన్ మద్దతుదారులు మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ లలిత జ్యోతయ్య, నూకం వెంకటయ్య,బీసి సంఘం నాయకులు మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్, దేవేందర్ యాదవ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి శివధర్ రెడ్డిని కలిసిన శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్ట్ విట్టల్ రెడ్డి



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాస్, డిజిపి శివధర్ రెడ్డి సార్ ను నేటి సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించిన శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్ట్ విట్టల్ రెడ్డి.

## అతిథి అధ్యాపకులకు ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కుల అందజేత



**తలకొండపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నట ువంటి అతిథి ఆధ్యాపకులకు గత సంవత్సరం డిసెంబర్ నుండి ఇప్పటివరకు వేతనాలు రాలేదు అనే విషయం తెలుసుకున్న ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి మరియు డైరెక్టర్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డి కళాశాల ఫ్రెషర్స్ డే రోజున అతిథి ఆధ్యాపకులకు సకాలంలో వేతనాలు రానందున ఒక్కొక్కరికి పదివేల రూపాయలను ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారు ఇచ్చిన హామీ ప్రకారం శుక్రవారం కళాశాలను దర్శించి కళాశాలలోని 8మంది అధ్యాపకులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెక్కులు అందజేయడం జరిగింది. ఇందుకుగాను అతిథి అధ్యాపకులందరూ కూడా హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసినవారిలో అధ్యాపకులు సంకు పరమేష్,సంతోష్ కుమార్,విజయ్ కుమార్,వెంకన్న,శ్రీనివాస్, గార్గేయి,పద్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఆర్ మాధవరావు ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ సెక్రటరీ శ్రీ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట్ పెద్ద చెరువు లోని వ్యర్థాల తొలగింపు

**-ప్రజాజ్యోతి ఎఫెక్ట్**

**- ప్రజాజ్యోతి వార్త కు రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు**

**- జెసిపి సహాయంతో వ్యర్థాలు తొలగించిన మున్సిపల్ సిబ్బంది**

**- సంతోషం వ్యక్తం చేసిన పర్యాటకులు, స్థానిక ప్రజలు**









**శామీర్ పేట్, అక్టోబర్ 17,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట పెద్ద చెరువు నిమర్జన వ్యర్థాలతో పర్యాటకులకుఇబ్బందిగా ఉండడం తో శామీర్ పేట్ పెద్ద చెరువులో నిమర్జనం వ్యర్థాలు అనే శీర్షికతో (అక్టోబర్ 16) ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన తూముకుంట మున్సిపల్ అధికారులు శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జెసిపి యంత్రాన్ని ఉపయోగించి చెరువులో పేరుకుపోయిన వినాయక నిమజ్జన వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. పత్రిక కథనంతో స్పందించిన అధికారులపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.


ప్రజాజ్యోతి

17 Oct 2025 - Page 4

శామీర్ పేట్ పెద్ద చెరువులో నిమజ్జన వ్యర్థాలు

- పట్టింపులేని మున్సిపల్ అధికారులు

- నీటిలో పేరుకుపోయిన వ్యర్థాలతో దుర్వాసన

## శనివారం తెలంగాణ బంద్..వారికి డీజీపీ బి. శివధర్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** ఈనెల 18వ తేదీన వివిధ పార్టీలు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. బంద్ పేరుతో అవాంచనీయ సంఘటనలకు గానీ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గానీ పాల్పడినట్లయితే చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని డిజిపి అన్నారు. పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తాయని, బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని డిజిపి సూచించారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కాగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ సహా, బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు తెలిపాయి. అటు సుప్రీంకోర్టులో తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంతో..పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.



## ఐదో రోజు కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర

### - అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన కృష్ణ

**చేవెళ్ల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):** స్వామి శరణం స్వామియే శరణమయ్యప్ప శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర శ్రీ శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు మహా పాదయాత్ర ఐదవ రోజు శుక్రవారం వనపర్తి జిల్లా శ్రీ కౌండిన్య గోత్ర బాచుపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానం చేరుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండలం కేసారం గ్రామానికి చెందినటువంటి కృష్ణ పాదయాత్ర చేస్తూ వస్తున్న అయ్యప్ప స్వాములకు బిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్పస్వామి మహా పాదయాత్ర అయ్యప్ప స్వాములు కృష్ణ స్వామికి శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్గారి శ్రీనివాస్ రెడ్డి కేశపల్లి శ్రీనివాస్ రెడ్డి జైన రామ్ రెడ్డి నరసింహారెడ్డి తదితర స్వాములు పాల్గొన్నారు.



# స్థానిక పోరుకు సిద్ధంగా ఉండండి

### - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
### - బిఆర్ఎస్ లో చేరిన ఆలూరు మాజీ సర్పంచ్



**చేవెళ్ల, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):** స్థానిక పోరుకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి బీఆర్ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లో ఆమె నివాసంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లొళ్ల కృష్టారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం ఆలూరు మాజీ సర్పంచ్ విజయ లక్ష్మీ నర్సిములు తన అనుచరులతో కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పేరిట ఇన్నాళ్లు డ్రామాలు చేసిందని, హైకోర్టు, సుప్రీం కోర్టు మొట్టికాయలు వేయడమే ఇందుకు నిదర్శనమని విమర్శించారు. ఏ క్షణమైనా రీ షెడ్యూల్ ఇచ్చి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని, ఈ మేరకు పార్టీ కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు సర్పంచ్ స్థానాల్లోనూ గులాబీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో సముచిత గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరి స్వర్ణలత దర్శన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనె కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కసిరె వెంకటేశ్, చేవెళ్ల టౌన్ ప్రెసిడెంట్ తోట శేఖర్, మాజీ వార్డు సభ్యుడు, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బీసీల రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

### -బీసీ జేఏసీ తలపెట్టిన నేటి రాష్ట్ర బంద్ కు అనాధల సంపూర్ణ మద్దతు
### -ధర్నాలు, రాస్తారోకోలతో దేశాన్ని కదిలించేలా బంద్ : బీసీల సత్తా చూపిస్తాం
### -తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు బొక్క వెంకటయ్య



**హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :** నేటి బీసీల రాష్ట్ర బంధ్ ను విజయవంతం చేయాలని అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు అనాధల సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ధర్నాలు, రాస్తారోకోలతో దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుందని, బీసీల సత్తా ఏంటో చూపిస్తాం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు విడుదల చేసిన జీవో 9పై హైకోర్టులో స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ నేడు(శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, అనాధలు, బీసీ ప్రజలందరూ బంధులో పాల్గొని బంధును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ బిసిల ఆత్మగౌరవం, రాజకీయ రిజర్వేషన్స్ లలో వాటా కోసం ఐక్య పోరాటాలు చేయాలన్నారు. బిసి ఉద్యమానికి ఒక స్వరూపం వచ్చే సమయం ఆసన్నమైందని, స్వార్ధ ప్రయోజనాలు వద్దన్నారు. అన్ని సంఘాల ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ తరహాలో నేడు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేపట్టాలని అన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారీ రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ కోరాలని అన్నారు. నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా, స్టే విధించి బీసీల హక్కులకు విఘాతం కలిగించారని మండి పడ్డారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం అన్యాయం అన్నారు. గత 75 ఏళ్లుగా బిసిల రాజ్యాధికారానికి ఆధిపత్య కులాలు, పాలక వర్గాలు అడ్డు పడటం దుర్మార్గం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బిసిలు ఐక్యమై ఒక శక్తిగా అవతరించడం ఎంతో ముఖ్యం అన్నారు. బిసి రిజర్వేషన్స్ లపై హైకోర్ట్ స్తే బీసీలకు చీకటి రోజని, ఇది బిసిల నోటికాడి బుక్క ఎత్తగొట్టడమే అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే రన్నికలకు వెళ్ళాలన్నారు. అవసరమైతే ఢిల్లీలో పోరాటాలకు సిద్ధమని అన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి..ఎమ్మెల్యే శ్రీ గణేష్

### ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు వినతి పత్రం అందజేస్తున్న జంపన ప్రతాప్..

**బోయిన్ పల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు కంటోన్మెంట్ బోర్డు మూడవ వ వార్డు పరిధిలోని బాలంరాయి ఈదుగా అంబేద్కర్ నగర్ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి యబై లక్షల రూపాయల నిధులు కేటాయించాలని కోరుతూ, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అద్వర్యం లో స్థానికులు శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని కలసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ , త్వరలోనే అవసరమైన నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. పేదలు నివసించే బస్తిలో కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల వివిధ శుభకార్యాలు నిర్వహించడానికి ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ ప్రాంతం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగితే అందరికి సౌకర్యంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఇల్లందుల శంకర్, చిన్నరాజు, గిరిధర్, కరణ్ సింగ్ తదితరలు బస్తివాసులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలు మనందరిది

### - పాఠశాల పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి
### - రాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని

**తలకొండపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకోవల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉండాలని రాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో చెత్త వేయటం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. బడి గుడి సమానమనీ తెలిపారు. ప్రాథమిక పాఠశాలలలో చిన్నారులు ఉన్నారని పాఠశాలలలో చెత్తను వేయారాదనీ అన్నారు. పాఠశాల అంచుల్లో ఉన్న యజమానులు ముఖ్య సూచనగా వారు పాఠశాలలలో ఎలాంటి చెత్తను వేయరాదని సూచిస్తుంది. అభివృద్ధి మరియు మార్పు కోసం అందరూ పాటుపడాలనీ రాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని కొనియాడారు.

# కేశవరం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### -పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్.



**శామీర్ పేట్, అక్టోబర్ 17,(ప్రజాజ్యోతి)** కులమతాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ముడుచింతలపల్లి మున్సిపాలిటీ, కేశవరం గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ఇళ్లను అందించిందని తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లక్షలాది మంది పేద కుటుంబాలకు లబ్ధి కలిగిందని చెప్పారు. లబ్ధిదారులు మాట్లాడుతూ రూ 5 లక్షలతో తమకు సొంతిల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనే మహేందర్ రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల కోసం నేటి తెలంగాణ బంద్

### - టి అర్ పి సంపూర్ణ మద్దతు
### - ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్ చారి



**సికింద్రాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** తెలంగాణ లో బీసీలకు రిజర్వేషన్లు రావడాన్ని అడ్డుకుంటున్న కుట్రదారులపై నిరసనగా నేడు తెలంగాణ బంద్ లో ప్రతి బీసీ తప్పనిసరిగా పాల్గొనాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్ చారి పిలుపునిచ్చారు. టీఆర్పీ చీఫ్ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు ఈ బంద్ నిర్వహిస్తున్నామని, బీసీల భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యమంగా ఈ బంద్ నిలుస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మూసివేయాలని, ఒక్క వాహనం కూడా రోడ్డు మీద తిరగకూడదని ఆయన స్పష్టం చేశారు. బంద్ ను అడ్డుకునే ప్రయత్నం చేస్తే పోలీస్ స్టేషన్లను ముట్టడించే కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ బంద్ కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపి, పార్టీ కార్యకర్తలు నిరసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించినట్లు వేములవాడ మదన్ మోహన్ చారి వెల్లడించారు.

## క్రైస్తవ సభల పోస్టర్ ఆవిష్కరణ..



**బోయిన్ పల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ సిక్కువిలేజ్ ధోబీఘాట్ హాకీ గ్రౌండ్స్ లో ఈనెల 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు క్రైస్తవ మహాసభలు జరగనున్నాయి ఫాదర్ జార్జ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహాసభలకు ప్రఖ్యాత ప్రభోదకులు ఫాదర్ బెర్క్ మెన్స్ హాజరు కానున్నారు ఈ నేపధ్యం మహాసభల ను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో క్రైస్తవ సభలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన పలువురు ఫాదర్ లతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జూలియస్, అరుణ్,దినకరన్,ఆనంద్, సాల్మన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్ విజయవంతం చేద్దాం బీసీ రిజర్వేషన్లు సాధిద్దాం ఈటల



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం బీసీ సంఘాల పిలుపుమేరకు శనివారం నిర్వహించనున్న "తెలంగాణ బంద్" కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొననున్నారు. కంటోన్మెంట్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జరుగనున్న ఈ నిరసనలో ఎంపీ ఈటల రాజేందర్ శనివారం ఉదయం 6 గంటలకు పాల్గొని బీసీ సంఘాలకు సంఘీభావం ప్రకటించనున్నారు. బీసీలకు న్యాయం చేయడం, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ ఉద్యమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు.

# ఊపందుకున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచారం

### - కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** షేక్ పేట్ డివిజన్ బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఓయూ కాలనీ లోనీ అంబర్లీ అపార్ట్మెంట్ వాసులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా షేక్ పేట్ డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, షేక్ పేట్ డివిజన్ ఇంచార్జ వీరేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,తదనంతరం ఓయూ కాలనీ లోనీ అంబర్లీ అపార్ట్మెంట్ వాసులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీజేపీనీ గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, జూబ్లీహిల్స్ పరిధిలోని షేక్ పేట్ డివిజన్లో కార్యకర్తలకు ,ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యాలయం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు బీజేపీ ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని,ప్రతి నాయకుడు,కార్యకర్త ఎన్నికల ప్రచారం అయ్యేవరకు విశ్రమించకుండా ప్రతి ఒక్క ఓటరును ఇంటికి వెళ్లి కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ ఆయా సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనే నమ్మకాన్ని కలిగించి బీజేపీకి ఓటు వేసేలా చూడాలని సూచించారు, షేక్ పేట్ డివిజన్ లోని అన్ని అపార్ట్మెంట్ వాసులను కలిసి ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ,బి. ఆర్. ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదు వారి గత పదేళ్ల విఫలమైన పాలనను ప్రజలకు తెలియజేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ,గడిచిన 2 ఏళ్ల పాలనను ఎండగడుతూ ప్రజలకు చూపిస్తూ,ప్రతి ఒక్క కార్యకర్త,నాయకులు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని,సంస్కరణలను,బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వారి అమూల్యమైన ఓటును బీజేపీ కి వేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్, శివ, ప్రకాష్,వసంత్ యాదవ్ ,బుచ్చిరెడ్డి , అనిల్ గౌడ్ నరేంద్ర ముదిరాజ్ ,ఎల్లేష్, రాజు శెట్టి, శివా సింగ్ ,ఆంజనేయులు సాగర్,అరవింద్, వరలక్ష్మి ,వేణుగోపాల్ రెడ్డి ,మహేందర్ ,శ్రీనివాస్ రెడ్డి, జితేందర్, వరలక్ష్మి, పద్మ మేరీ, లక్ష్మణ్ ,గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్‌క్రాకర్ ప్రమాదాలకు గురైన పిల్లలకు ఉచిత కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు

### - వాసన్ ఐ కేర్ ప్రత్యేక దీపావళి సేవా కార్యక్రమం




**సికింద్రాబాద్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** దీపావళి సందర్భంగా పటాకుల వల్ల కంటి గాయాలు పొందే చిన్నారులను దృష్టిలో ఉంచుకుని వాసన్ ఐ కేర్ %-% ఏఎస్జీ హాస్పిటల్ ఒక ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది. అక్టోబర్ 15 నుంచి 24 వరకు దేశవ్యాప్తంగా ఉన్న వాసన్ ఐ కేర్ సెంటర్లలో 15 ఏళ్ల లోపు పిల్లలకు ఉచిత కంటి పరీక్షలు మరియు అవసరమైన శస్త్రచికిత్సలు అందించనున్నారు. వాసన్ ఐ కేర్ ప్రతినిధులు తెలిపారు. దీపావళి సమయంలో పటాకుల వల్ల సంభవించే ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి చిన్నారి కి తక్షణం, నిపుణులచే చికిత్స అందేలా ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కంటి గాయాలు నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం దృష్టికోల్పోయే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు. 2023లో దేశవ్యాప్తంగా జరిగిన పటాకుల ప్రమాదాల్లో 2,000 కంటే ఎక్కువ కంటి గాయాల కేసులు నమోదయ్యాయని, అందులో 60% పిల్లలలోనే ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. వీటిలో సుమారు 10% కేసులు శాశ్వతంగా చూపు కోల్పోయే స్థాయికి దారితీసినట్లు వైద్య గణాంకాలు వెల్లడించాయి. వాసన్ ఐ కేర్ వైద్యులు ప్రజలకు సురక్షిత దీపావళిని జరుపుకోవాలని, పిల్లలు పటాకులు వెలిగించే సమయంలో పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

# శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవములు పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి లో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయం లో జరిగిన శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ,స్వాములకు అన్న ప్రసాదాలు వడ్డించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్థలంలో ఉందని రైల్వే అధికారులు గుడి కి నోటీసులు

### వడ్డెర బస్తీ ప్రజల ఆరాధ్య దైవంగా పూజిస్తున్నారు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి



**సికింద్రాబాద్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** మాణికేశ్వర్ నగర్ ఫేజ్%-%2లో ఉన్న సాయిబాబా ఆలయాన్ని రక్షించేందుకు కేంద్ర మంత్రిని నిర్వాహకులు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల రైల్వే అధికారులు ఆలయం రైల్వే స్థలంలో ఉందని పేర్కొంటూ తొలగింపు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా వడ్డెర బస్తీ ప్రజల ఆరాధ్య దైవంగా ఉన్న సాయిబాబా దేవాలయం పై ప్రజలకు గాఢమైన భక్తి ఉందని, అందువల్ల దేవాలయాన్ని తొలగించకుండా పరిరక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని వడ్డెర బస్తీ ప్రజలు కోరారు. అలాగే సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న మాణికేశ్వర్ నగర్ నుండి వారసిగూడకు ఆర్‌యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జ్) నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లాల్ బహదూర్ కమ్యూనిటీ హాల్‌కి అదనపు అంతస్తు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని బండ కార్తీక చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యల పై కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో సాయిబాబా టెంపుల్ ప్రెసిడెంట్ గుండు రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, కమిటీ హాల్ ప్రెసిడెంట్ వెంకటేష్, బీజేవైఎం అయ్యప్ప రెడ్డి, తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, బిసి నాయకుడు నగేష్, మణి స్వామి, చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా దేవరంపల్లి గ్రామం స్వచ్ఛంద మద్యపాన నిషేధం అమలు

### అమ్మినవారికి కొన్నవారికి 25000జరిమానహర్షం వ్యక్తం చేసిన మహిళా సంఘాలు



**మోమిన్ పేట్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి )** మండలంలోని దేవరంపల్లి గ్రామం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువకులు కలసి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ం స్వచ్ఛంద మద్యపాన నిషేధం గ్రామంలో పూర్తిగా అమలవుతోంది. గ్రామ ప్రజల సంక్షేమం, కుటుంబాల శాంతి, యువత భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామ పెద్దలు తెలిపారు. మహిళలు ముందుండి ప్రచార యాత్రలు నిర్వహిస్తూ మద్యపానం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్తులకు వివరించారు. యువకులు కూడా పెద్దలతో కలసి మద్యపానాన్ని పూర్తిగా మానుకోవాలని సంకల్పం చేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబం "మద్యరహిత దేవరంపల్లి" అనే నినాదంతో ఏకమై, గ్రామంలో మద్యపాన పదార్థాల విక్రయం, వినియోగం పూర్తిగా నిషేధించాలని తీర్మానించింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువ నాయకులు కలిసి గ్రామ చౌరస్తాలో సమావేశమై ప్రజలకు మద్యపాన వ్యసనం నుండి బయటపడేలా పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ దేవరంపల్లి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ గ్రామం ఉదాహరణగా తీసుకుని మరిన్ని గ్రామాలు కూడా మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని వారు కోరారు. మద్యరహిత గ్రామమే అభివృద్ధి గ్రామం అన్న నినాదంతో దేవరంపల్లి ప్రజలు చూపిన సామూహిక చైతన్యం సమాజానికి స్ఫూర్తిదాయకమైంది. ఇకనుండి ఈ గ్రామంలో మద్యం అమ్మిన వారికి కొన్నవారికి 25000 రూపాయలు జరిమాన విధిస్తామని తెలిపారు.

## సమాచార హక్కుచట్టం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా టి.రాజేష్ ఏకగ్రీవ ఎన్నిక



**మోమిన్ పేట్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మోమిన్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా తలారి రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కేంద్ర కార్యాలయంలో ఎన్నిక చేయడం జరిగింది ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న అవినీతిని అంతం చేసేందుకు తన శక్తి మేర పని చేస్తానని ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తానని తెలిపారు అలాగే పౌరులు కోరిన ప్రతి సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి మనిషికి అందజేసేలా కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా తనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్న జాతీయ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు సురేష్ ఉపాధ్యాయులు గౌస్ కార్యదర్శి సాయిరాం నరేష్ మహేందర్ లకు ధన్యవాదాలు తెలిపారు

## మేము సైతం అప్పయిపల్లి అభివృద్ధి కోసం శాంతియుత నిరసన దీక్ష:





**కోడంగల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్:** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అప్పాయిపల్లికి కేటాయించిన మెడికల్, వెటర్నరీ నర్సింగ్ కళాశాలలు అప్పయిపల్లిలోనే నిర్మించాలని ప్రధాన డిమాండ్తో అప్పాయిపల్లి మెడికల్ కళాశాల అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ(%ూవీఙూ జీూజ%)ఆధ్వర్యంలో మేము సైతం అప్పాయిపల్లి అభివృద్ధి కోసం శాంతియుత నిరసన దీక్ష అప్పాయిపల్లి (ఎరన్ పల్లి) గ్రామస్తులు గ్రామంలో విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు, విద్యావంతులు ర్యాలీ నిర్వహించి మా గ్రామానికి కేటాయించిన మెడికల్,వెటర్నరీ,నర్సింగ్ కళాశాల లు ఇక్కడే నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ నిరసన దీక్షకు కేడిపి వేసిజేఏసీ మరియు ఉరుమేశ్వరం గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. కేడిపి జేఏసీ కో కన్వీనర్ ఎరన్ పల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేడిపి జెఎసి సలహాదారులు,కో కన్వీనర్స్ ఎరన్ పల్లి శ్రీనివాస్,గంటి సురేష్ కుమార్, రమేష్ బాబు,మధు యాదవ్, వెంకట్రామిరెడ్డి,మాసాని వెంకటయ్య,భీమ్ రాజ్, శివకుమార్ సింగ్,బొడ్రాయి వెంకటయ్య, ఉడిమేశ్వరం మధు మాట్లాడుతూ అప్పయ్యపల్లి 19 సర్వే నెంబర్ రైతుల దగ్గర నుండి మెడికల్,వెటర్నరీ,నర్సింగ్ కళాశాలలు నిర్మిస్తామని భూమి తీసుకుని పనులు మొదలుపెట్టి ఇక్కడి ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే వేరే ప్రాంతానికి కళాశాలలను తరలించడం ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి మెడికల్, వెటర్నరీ,నర్సింగ్ కళాశాలలను ఇక్కడే నిర్మించాలని తద్వారా వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధికి మీరిచ్చిన వరంగా భావిస్తారని విన్నవించడం జరిగింది. అవసరమైతే రేపు జరగబోయే స్థానిక సంస్థల (ఎంపీటీసీ,జెడ్పిటిసి,సర్పంచ్) ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇచ్చి ఇనానమస్ ఎన్నిక చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, రైతులు మాజీ సర్పంచ్ దత్తు సింగ్, మ్యాతరి సంగప్ప, ఉపసర్పంచ్ మల్లప్ప,దొబ్బలి పకీరప్ప,గోకుల్ సింగ్,గుడిసె వెంకటప్ప,దొడ్ల వెంకటయ్య,అమృతప్ప,మాజీ ఎంపీటీసీ శీను నాయక్,రాములు గౌడ్, బాల్రాజ్ గౌడ్,గిర్మి కిష్టప్ప,శేఖర్, భగవంతు,అగ్గనూరు మల్లప్ప,అశోక్ గౌడ్,శివప్రసాద్, మల్లప్ప, మహిళా సంఘాలు,కమలమ్మ,సుశీల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల సాధనకు.. నేడు బందు కు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :**స్థానిక ఎన్నికలలో బిసి రిజర్వేషన్ అమలు పరచడంలో విఫలమైన ప్రభుత్వాన్ని నిలదీస్తూ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశానుసారం నేడు బిసి సంఘాలు తెలంగాణ బంద్ కు పూర్తి స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ పక్షాన మద్దతు తెలియజేస్తున్నామని అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అశోక్ కుమార్ బిసి సంఘాల సన్నాహక సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42% బిసి రిజర్వేషన్ ఇస్తాం అని హామీ ఇచ్చిందో దానిని అమలు చేసే వరకు పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ తరపున బిసి సోదరులకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ బిసి రిజర్వేషన్ పైన నిరసనగా నేడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ, అబ్దుల్ బషీర్, గౌస్ ఇతర నాయకులు పాల్గొన్నారు



## నేడు వికారాబాద్ జిల్లా మాల మహానాడు సంఘాలు బీసీ సంఘాలకు సంపూర్ణ మద్దతు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 17 :** నేడు బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ బంద్ కి వికారాబాద్ జిల్లా మాలమహానాడు సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని వికారాబాద్ జిల్లా మాల మహానాడు సంఘాల అధ్యక్షులు బి. వెంకటేష్ తెలుపడం జరిగింది. బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని డిమాండ్ తో జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన అన్నారు. బిసీల స్థానిక సంస్థల రిజర్వేషన్లో 42 శాతం చట్టాన్ని గవర్నర్ఆమోదించకుండా ఆలస్యం చేయడం,అలాగే బి.సీ లకు వ్యతిరేకంగా హైకోర్టు స్టే ఇవ్వడం బి.సి వర్గాలపై జరుగుతున్న అన్యాయాన్ని అద్దం పడుతుందని. గత 75. సంవత్సరాలుగా బి.సీ లు రాజకీయ అంటరానితనాన్ని అనుభవిస్తున్నారని,ఈ అన్యాయాన్ని అడ్డుకోవడానికి,బి.సీ లకు తగిన న్యాయం,గౌరవం,హక్కులు సాధించే వరకు దళిత బహుజన ప్రజా సంఘులు బీ.సీ లకు అండగా ఉంటుయని అన్నారు. అక్టోబర్ 18.న తెలంగాణా బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు ప్రజా సంఘులా నాయకులు కార్యకర్తలు బంద్ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలనీ వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ కోరడమైనది

## కేజీబీవీలో కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగాల భర్తీ

### - ఎంఈఓ రామచందర్,ప్రిన్సిపాల్ కే.జ్యోతి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 17**: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర ంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్వీపర్,అటెండర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో కాం ట్ర ాక్ట్ పద్ధతిన ఉద్యోగాల భర్తీ చేపట్టడానికి అవకాశం ఉంది అని ఎం ఈఓ రాంచందర్,ప్రిన్సిపల్ కే.జ్యో తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని 18 నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిన గ్రామాల మహిళలు అర్హుల ని తెలిపారు. మహిళ స్వీపర్ ఉద్యోగానికి కనీసం 7 తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండ ాలి,అలాగే అటెండర్ ఉద్యోగానికి 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన మహిళలు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఈనెల 20వ తేదీలోపు చౌడాపూర్ కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని ప్రిన్సిపల్ కోరారు. ఏదైనా సమాచారం తెలుసుకోవడానికి కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని అన్నారు.

## బీసీ బందుకు అందరూ సహకరించాలి



**కొడంగల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు కోడంగల్ పట్టణంలోని బీసీ భవన్ లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు రేపు అనగా తేదీ 18 శనివారం నాడు బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రధాన డిమాండ్ తో బంధువుని నిర్వహిస్తున్నాం. ఈ బందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు సహకరించి బంధువులు విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ యాదవ్, సీనియర్ న్యాయవాది జిల్లా బీసీ సంఘం నాయకుడు బోయిని వెంకటయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్ భగవంతు ముదిరాజ్, తాలూకా బీసీ సంఘం కార్యదర్శి ఓం ప్రకాష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ అబ్దుల్ కలాం బెస్ట్ అవార్డు అందుకున్న డివి నరేష్ రాజ్ ముదిరాజ్:



**కోడంగల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ :**డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న నవీన ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ డివి నరేష్ రాజ్ .లీడ్ ఇండియా ఫౌండేషన్ వారు మాజీరాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో డాక్టర్ డి వి నరేష్ రాజ్ డి ఆర్ డి ఓ చైర్మన్ సతీష్ కుమార్, లీడ్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన ఆచార్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, చేతుల మీదుగా డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఇట్టి కార్యక్రమం వివిధ పాఠశాల కరస్పాండేన్స్ , ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థుని, విద్యార్థులు తల్లిదండ్రులు , స్నేహితులు, తదితరులు ప్రిన్సిపాల్ డీవీ నరేష్ రాజ్ ముదిరాజ్ కు శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఏసీబీకు పట్టుబడ్డ అవినీతి అధికారులు




**పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :**వికారాబాద్ జిల్లా పరిగి లో ఫారెస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఏసిబి నిర్వహించిన సోదాలో 40000 వేలు లంచం తీసుకుంటూ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మొయినోద్దీన్, సాయికుమార్, వారి డ్రైవర్ బాలకృష్ణ పట్టుబడ్డారు. ఒక కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్ కు అధికారులు 40000 వేలు డిమాండ్ చేసినట్లు తెలిసింది.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్,గవాయ్ గారిపై దాడి న్యాయ వ్యవస్థ పై,ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా భావిస్తున్నాం

**- సీజే పై దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై లోతైన దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్,**

**- తాసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన,**

**- మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందించిన ఎమ్మార్పీఎస్.**

**- ఎమ్మార్పీఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు మెట్లి సూర్యప్రకాష్ మాదిగ**



**యాలాల్ అక్టోబర్ 17( ప్రజా జ్యోతి )**సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ గారి పై సుప్రీం కోర్టులో జరిగిన దాడినీ నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ ఉద్యమ కార్యాచరణలో బాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 17న అన్ని మండల కేంద్రాల్లో నల్ల జెండాలతో, బ్యాడ్జీలతో నిరసనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు యాలాల్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రం అందించరూ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ, పాల్గొని మాట్లాడుతూ.... చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ గారిపై దాడి ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగాన్ని, అవమానించే ప్రయత్నమని అన్నారు దాడి చేసిన రాకేష్ కిషోర్ పై ఈ దాడి వెనుక ఉన్న ఆధిపత్య శక్తులను గుర్తించి కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింలు మాదిగ, లాలప్ప మాదిగ,శాంతు కుమార్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, సాయిలు మాదిగ, మెట్లి కృష్ణ, నరేష్ మాదిగ, మహేష్, చింటూ, సుధాకర్ మాదిగ, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## -బీసీ లకు అన్యాయం చేస్తే ఊరుకోం

## -సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్



**తాండూరు అక్టోబర్ 17 ప్రజా జ్యోతి : –** సిపిఎం తలపెట్టిన ఛలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులతో అడ్డుకొని అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు వ్యతిరికి స్తుందని ప్రశ్నించారు. శుక్రవారం రోజు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్,యు. బుగ్గప్ప.మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ సర్కార్ అడ్డుకుంటూ రాష్ట్రంలో బంద్ కు మద్దతు అంటూ రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుందని విమర్శించారు.ఇలాంటి వైఖరిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వడం ఇష్టం లేకనే బిసి బిల్లును ఆమోదించకుండా అడ్డుకుంటుందన్నారు.కేంద్రంపై బీసీ జేఏసీ పోరాడితేనే 18న రాష్ట్ర బంద్ కు సిపిఎం మద్దతిస్తుందని లేదంటే స్వతంత్రంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బుస్సా చంద్రయ్య,సిపిఎం నాయకులు యు మల్కయ్య, క్రిష్ణా,నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేదరిక నిర్మూలన దినోత్సవం:



**కొడంగల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్ లోఈరోజు అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అభివృద్ధి చెందని మరియు చెందుతున్న దేశాలలో అభివృద్ధికి పేదరికం ఒక ప్రధాన ఆటంకంగా మారిందని, జనాభా విస్ఫోటనం, నిరుద్యోగం, సంపద మరియు వనరుల అసమాన విస్తరణ, ప్రకృతి విపత్తులు వంటివి పేదరికానికి ప్రధాన కారణాలని, దేశ అభ్యున్నతికి ముఖ్యమైనది తలసరి ఆదాయాన్ని ప్రధానంగా పరిగణించే మానవ అభివృద్ధి సూచిక కాదని, ఇతర సున్నిత అంశాలను కూడా స్పృశించే ఆనంద సూచిక ముఖ్యమని తెలిపారు. ప్రస్తుత కాలంలో శిశు మరణాలు, ఆయుర్దాయం మరియు అక్షరాస్యతలను పరిగణించే భౌతిక జీవన నాణ్యత సూచిక ప్రాధాన్యతను సంతరించుకుందని, అధిక తలసరి ఆదాయాలు కలిగిన మధ్య ఆసియాచమురు సంపన్న దేశాలలో నిజానికి ఇది చాలా తక్కువని మరో వై పు, శ్రీలంక, భూటాన్ మరియు భారతదేశంలోని కేరళతక్కువ తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నప్పటికీ అధిక భౌతిక జీవన నాణ్యత సూచికను కలిగి ఉన్నాయన్నారు. వరుసగా 8వ సారి ఆనంద సూచికలో అగ్ర స్థానంలో నిలిచిన ఫిన్లాండ్ దేశం అందరికీ ఆదర్శమన్నారు. భారత ప్రభుత్వాలు గరీబీ హటావో, అంత్యోదయ వంటి పథకాల ద్వారా పేదరిక నిర్మూలనకు ఎంతగానో కృషి చేసాయని, అత్యంత పేదల అభివృద్ధే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. జనాభా నియంత్రణ, వ్యక్తిగత నైపుణ్యాల పెంపు మరియు స్వయం ఉపాధి ద్వారా నిరుద్యోగ నిర్మూలన, పొదుపు వంటి చర్యలు పేదరిక నిర్మూలనకు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ప్రతి ఒక్కరూ నిజాయితీగా కష్టపడి పనిచేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. రాంబాబు, డా. ఆర్. శ్రీనివాస్, డా. జైపాల్, డా. సోమ్లా. యం. హరిప్రియ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

## - నేర నియంత్రణలో సీసీటీవీల పాత్ర కీలకం

## - జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)**: మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నియడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షలో ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై ఎస్పీ దృష్టి సారించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, విచారణను వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, జారీ అయిన నాన్–బెయిలబుల్ వారెంట్ల (ఎన్ ఆర్ డబ్ల్యు లు) అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచి వారిని నియంత్రించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలకు గల కారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న హాట్‌స్పాట్‌లలో నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించడానికి కళాజాత బృందాల ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, బాలికలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటువంటి అఘాయిత్యాలకు పాల్పడే వారిపై ఎటువంటి జాప్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి నేర చరిత్రను పూర్తిగా పరిశీలించి రౌడీ షీట్‌లు తెరవాలని, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడానికి రికార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. సమాజంలో మహిళలు, బాలికలకు పూర్తి భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఆయన తెలిపినారు . ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలన కొరకు కష్టపడి పని చేయాలని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర చాలా కీలకమని ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజలలో సీసీటీవీల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని, వాటి ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా, గుట్కా విక్రయాలు, పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు, రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారాంతపు రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఓపెన్ డ్రింకింగ్ నివారణ, మరియు వాహనాల తనిఖీలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఇ–పెట్టీ కేసులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్‌ను సమర్థవంతంగా వినియోగించుకొని కేసుల కన్విక్షన్ శాతాన్ని పెంచాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ ఇటీవల కేసులలో కేసులలో కన్వెన్షన్ రావడానికి సహకరించిన కోడంగల్ కోర్ట్ ఏపీపిఓ అధికారి వి.అభినై, వికారాబాద్ ఏ జె ఎఫ్ సి ఎం కోర్ట్ అధికారిని ఏపిపి సమీనా బేగం, పోలీస్ అధికారులు ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ సరోజా, కోడంగల్, పిఎస్, ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ, నవాబ్ పేట్ పిఎస్ ఎస్‌హెచ్ఓ పున్లిక్ ,కోర్ట్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ మరియి కోర్ట్ కానిస్టేబుల్ అధికారులకు శాలువాతో సత్కరించి, మేమంటోలు అందించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ , వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి , తాండూర్ డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి, పరిగి డిఎస్‌పి శ్రీనివాస్ , డిటిసి డిఎస్పి శ్రీనివాసులు అధికారులు, డి సి ఆర్ బి డి ఎస్ పి జానయ్య , ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

**-దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి.**

**-అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సినియర్ జడ్డిలతో విచారణ చేయించాలి.**

**-ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి.**

**-యంఆర్పియస్, యంయస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వమిదాస్,యంఆర్పిఎస్ సీనియర్ నాయకులు తనేం నర్సిములు,**



**ధారూర్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)** సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని దాడి వెనుక ఉన్నశక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సినియర్ జడ్డిలతో విచారణ చేయించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలనియంఆర్పియస్,యంయస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వమిదాస్,యంఆర్పిఎస్ సీనియర్ నాయకులు తనేం నర్సిములు,డిమాండ్ చేసారు'శుక్రవారంనాడు నాడు మండల తాహసీల్దార్ కు యంఆర్పియస్ నాయకులతో కలసి వినతి పత్రం సమర్పించారు,ఈ సందర్భంగా యంఆర్పియస్,యంయస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వమిదాస్,యంఆర్పి ఎస్ సీనియర్ నాయకులు తనేం నర్సిములు,మాట్లాడుతూ....అక్టోబర్ 7, 2025 రోజున భారత సుప్రిం కోర్డు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్నసమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు. చీఫ్ జస్టిస్ పై మీద జరిగిన దాడి అనాగరికమైందని ఈ దాడి ప్రజాస్వామిక స్పూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉందని ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భాంతికి గురి చేసిందని దళిత,పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురికావడం జరిగిందని అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి పై సుప్రిం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక పోతున్నాయని అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారని ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. అలాగే దాడి వెనుక ఉన్నశక్తులను గుర్తించి వారిని కట్టినగా శిక్ష పడేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్డిలను దర్యాప్తు కోసం నియమించాలని అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో యంఆర్పియస్ నాయకులు లక్ష్మయ్య,శంకర్,భా రతి,అమృత, నందు,రా జు,మురళి,శివరాజ్,మదులపల్లి బాల్ రాజ పాల్గొన్నారు,

# తాండూరు టూ హైదరాబాద్ రహదారి యమలోకం కు దారి

**ప్రధాన రహదారిపై వరుస ప్రమాదాలు,**

**ప్రతి నిత్యం రక్తపాతమే,**

**ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని ప్రజా ప్రతినిధులు,**







**ధారూర్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)**
తాండూరు హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రస్తుతం ప్రయాణికులకు 'యమలోకానికి దారి'గా మారిపోయింది. అభివృద్ధి మంత్రం జపిస్తూ పాలన చేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు, కనీసం మౌలిక సదుపాయాలైన రోడ్లను కూడా సరిగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఈ వరుస ప్రవాదాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ రోడ్డు పై ప్రయాణం అంటే చావును కొని తెచ్చుకోవడమే అన్నంత భయంకరమైన పరిస్థితి నెలకొంది.

**- రోడ్డు కాదు... మృత్యు కూపం,**

తాండూరు నుండి హైదరాబాద్‌ను కలిపే ఈ ప్రధాన రహదారిపై ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు, ప్యాచ్‌వర్క్‌లు, చిత్తడి నేలలే దర్శనమిస్తున్నాయి. రోడ్డు సరిగా లేకపోవడం వల్ల వాహనదారులు అతి కష్టం మీద బండి నడపాల్సి వస్తోంది. చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిలిచి, గుంతలు కనిపించక, నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా, పాలక వర్గానికి, సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం అత్యంత దారుణం.

– ప్రజాప్రతినిధుల మౌనం: ప్రాణాలు విలువలేనివా..?

స్థానిక శాసనసభ్యులు, తర ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధిని గురించి గొప్పలు చెప్పుకోవడంలో ముందుంటారు. మరి ఇదే నియోజకవర్గంలో ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఈ రోడ్ల దుస్థితి వారి కంటికి కనపడదా....? అని వాహనదారులు అంటున్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తొస్తారా....?మనుషులు చనిపోతుంటే కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దేనికి సంకేతం....? మీరు ప్రతిజ్ఞ చేసింది ప్రజల సంక్షేమం కోసమా...? లేక కేవలం మీ రాజకీయ ప్రయోజనాల కోసమా...? అంటూ వాహనదారులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- అధికారుల నిర్లక్ష్యం: నిధులేమయ్యాయి...?**

ఆర్అండ్ బీ,ఇతర సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ఈ దుస్థితికి ప్రధాన కారణం. రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం కేటాయించిన లక్షల కోట్ల నిధులు ఏమవుతున్నాయి...? ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి...?రోడ్ల మరమ్మత్తుల కోసం కేటాయించిన డబ్బును సరిగ్గా ఉపయోగించకుండా, తాత్కాలిక ప్యాచ్‌వర్క్‌లు వేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ అధికారుల నిర్లక్ష్యం వల్ల రోడ్లపై రక్తం ఏరులై పారుతోంది. దీనికి బాధ్యులు ఎవరు...?

**ప్రభుత్వం తక్షణమే స్పందించాలి...!**

ఇది కేవలం ఒక వార్త మాత్రమే కాదు, వందలాది మంది ప్రజల ఆవేదన. స్థానిక నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరిచి, అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి, ఈ రహదారిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించాలి. లేదంటే, ఈ 'యమలోకపు దారి'కి బలైపోయిన ప్రతి ప్రాణానికి రాజకీయ నాయకులు అధికారులే జవాబు చెప్పాల్సి ఉంటుంది. హైదరాబాద్‌కి చేరుకోవడానికి తాండూరు ప్రజలు రోడ్డు మార్గాన కాదు... అదృష్టం మీదే ఆధారపడాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది.